**Download Telugu Daily PDF from**: http://www.freejobalert.com/dailypdftelugu



## చైనాలో భారత్ మూడో IT కారిడార్

భారత్, చైనా కంపెనీలు భాగస్వామ్యాలు కుదుర్చుకోవడం సులభతరం చేసేందుకు వీలుగా చైనాలో భారత్ మూడో IT కారిడార్‌ను ప్రారంభించింది. IT కారిడార్ అభివృద్ధికి జియాంగ్సు ప్రావిన్సులోని సుగ్జూ నగరంతో IT పరిశ్రమ సంఘం నాస్కామ్ ఒప్పందం కుదుర్చుకుంది.

## పాక్ సెనేట్ సమావేశానికి హిందూ మహిళా సారథ్యం

పాకిస్తాన్ తొలి హిందూ మహిళా సెనేటర్ కృష్ణకుమారి కోహ్లి పార్లమెంట్ సమావేశానికి సారథ్యం వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఆమెకే నాటి సమావేశానికి సారధ్యం బాధ్యతలు అప్పగించాలని సెనేట్ ఛైర్మన్ నిర్ణయించినట్లు సెనేటర్ ఫైజల్ జావేద్ అన్నారు.

## ప్రియాంక దూబేకు చమేలీ దేవి జైన్ అవార్డు

ప్రముఖ పాత్రికేయురాలు, బిబిసి ఢిల్లీ బ్యూరో ద్విభాషా వ్యాఖ్యాత ప్రియాంక దూబే ప్రతిష్టాత్మక చమేలీ దేవి జైన్ అవార్డు - 2018 సంవత్సరానికి ఎంపికయ్యారు. ఈ అవార్డును ఢిల్లీలో ప్రధానం చేయనున్నారు.

## ఉపరాష్ట్రపతికి గౌరవ డాక్టరేట్

భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకి యూనివర్సిటీ డీస్ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఈ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న తొలి భారతీయుడిగా వెంకయ్యనాయుడు గుర్తింపు పొందారు. UNO ఆధ్వర్యంలో ఏర్పాటైన యూనివర్సిటీ ఆఫ్ పీస్ కార్యక్రమంలో ఈ డాక్టరేట్‌ను అందజేశారు.

## అయోధ్యపై సంప్రదింపుల కమిటీ నియామకం

అయోధ్యలోని రామజన్మభూమి బాబ్రీ మసీదు వివాదంలో సుప్రీంకోర్టు సంప్రదింపుల కమిటీని నియమించింది. ఈ కమిటీలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఫకీర్ మహ్మద్ ఇబ్రహీం ఖలీఫుల్లా అధ్యక్షతన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్, సీనియర్ న్యాయవాది శ్రీరాం పంచు సభ్యులుగా ఈ మధ్యవర్తిత్వ మండలి ఏర్పాటయింది. ఈమేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ ఎస్.ఏ.బోబ్డే, జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్.ఎ.నజీర్‌లతో కూడిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఆదేశాలిచ్చింది. ఈ చర్చలు కూడా అయోధ్యకు 7 కి||మీ దూరంలోని జిల్లా కేంద్రమైన ఫైజాబాద్‌లోనే జరగాలి అని పేర్కొంది. 8 వారాల్లో నివేదిక ఇవ్వాలని పేర్కొంది.

## కుప్ప కూలిన మిగ్-21 యుద్ధ విమానం

భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానం మిగ్-21 రాజస్థాన్‌లోని బీకానేర్ జిల్లాలో ప్రమాదవశాత్తు కుప్పకూలింది. బీకానేర్ నగరానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న శోభా సర్‌కి ప్రాంతంలో కుప్పకూలింది.

## మిజోరాం గవర్నర్ రాజశేఖరన్ రాజీనామా

మిజోరాం గవర్నర్ రాజశేఖరన్ తన పదవికి రాజీనామా చేశారు. అస్సాం గవర్నర్ జగదీష్ ముఖికి మిజోరాం గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## GST వార్షిక రిటర్న్‌ల గడువు పొడిగింపు

2017-18 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రిటర్న్‌ల గడువును ప్రభుత్వం పొడిగించింది. జూన్ 30 (2019) వరకు రిటర్న్‌లు దాఖలు చేసేందుకు వీలు కల్పించింది.

## గ్రాట్యుటీ పన్ను మినహాయింపు పరిమితి రెట్టింపు

ఆదాయపు పన్ను చట్టం - 1961 సెక్షన్ 10 (10) (iii) ప్రకారం గ్రాట్యుటీపై ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని ఆర్థిక శాఖ రెట్టింపు చేసిందని కార్మిక మంత్రి తెలియజేశారు. ఇప్పటివరకు రూ. 10 లక్షలపై గ్రాట్యుటీపై ఆదాయపన్ను భారం పడుతుండగా ఇకపై రూ.20 లక్షల వరకు ఈ పరిమితి పెరిగింది.

## ప్రతిష్టాత్మక లండన్ సీకెం పురస్కారం

కడప యోగి వేమన విశ్వవిద్యాలయం మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీ ఆచార్యులు ఎంవీ శంకర్‌కు ప్రతిష్టాత్మక రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ అందించే సీకెం (చార్టెడ్ కెమిస్ట్) పురస్కారం లభించింది. రాష్ట్రంలో సీకెం పురస్కారం అందుకున్న తొలి ఆచార్యుడుగా, పరిశోధకుడిగా ఆయన రికార్డు సృష్టించారు.

## క్విజ్

1) భారత్ ఏదేశంలో మూడో IT కారిడార్‌ను ప్రారంభించింది?
(A) రష్యా
(B) అమెరికా
(C) చైనా
(D) జపాన్
Ans:C

2) పాకిస్తాన్‌లో సెనేట్ సమావేశానికి సారథ్యం వహించిన తొలి హిందూ మహిళా సెనేటర్ ఎవరు?
(A) కృష్ణకుమారీ కొహ్లి
(B) రాజకుమారి కొహ్లి
(C) రాజేశ్వరి దేవి
(D) ఈశ్వరి దేవి
Ans:A

3) 2018 సంవత్సరానికిగాను చమేలీ దేవి జైన్ అవార్డుకు ఎవరు ఎంపికయ్యారు?
(A) ప్రియాంక చోప్రా
(B) ప్రియాంక దూబే
(C) ప్రియాంక
(D) అనుమోలీ దేవి
Ans:B

4) ఉపరాష్ట్రపతి ఏ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు?
(A) యూనివర్సిటీ ఆఫ్ పీస్
(B) యూనివర్సిటీ డీస్
(C) సెంట్రల్ యూనివర్సిటీ
(D) కోస్టారికా యూనివర్సిటీ
Ans:B

5) అయోధ్యపై సంప్రదింపుల కమిటీని ఏకోర్టు నియమించింది?
(A) అలహాబాద్ హైకోర్టు
(B) ఢిల్లీ హైకోర్టు
(C) సుప్రీంకోర్టు
(D) ఏదీకాదు
Ans:C

6) భారతదేశంలో ఇటీవల ఏరాష్ట్రంలో మిగ్-21 యుద్ధ విమానం కుప్పకూలింది?
(A) గుజరాత్
(B) రజస్థాన్
(C) హర్యానా
(D) కేరళ
Ans:B

7) రాజశేఖరన్ ఏ రాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేయడం జరిగింది?
(A) నాగాలాండ్
(B) అస్సాం
(C) మిజోరాం
(D) త్రిపుర
Ans:C

8) 2019వ సం||లో ఏ తేదీ వరకు GST వార్షిక రిటర్న్‌ల గడువు పొడిగించింది?
(A) మే 30 (2019)
(B) జులై 30 (2019)
(C) జూన్ 30 (2019)
(D) ఏప్రిల్ 30 (2019)
Ans:C

9) గ్రాట్యుటీ పన్ను మినహాయింపు పరిమితిని ఎన్ని లక్షల రూపాయల వరకు రెట్టింపు చేసింది?
(A) రూ. 10 లక్షలు
(B) రూ. 30 లక్షలు
(C) రూ. 20 లక్షలు
(D) రూ. 5 లక్షలు
Ans:C

10) కడప యోగి వేమన విశ్వవిద్యాలయం మెటీరియల్ సైన్సు అండ్ నానో టెక్నాలజీ ఆచార్యులు ఎంవీ శంకర్‌కు ఏ అవార్డు లభించింది?
(A) లండన్ సీకెం పురస్కారం
(B) న్యూయార్క్ సీకెం పురస్కారం
(C) జపాన్ సీకెం పురస్కారం
(D) పైవన్నీ
Ans:A

## JOB ALERTS

**RRB Recruitment 2019**
Exam Name: Ministerial & Isolated Category Posts
Vacancies: 1665
Qualification: 10+2, Any Degree, PG
Last Date: 07-04-2019
Online Apply Link
https://bit.ly/2TG5gwD

**SSC Recruitment 2019**
Exam Name: CHSL (10+2) Exam
Qualification: 12th Class
Last Date: 05-04-2019
Online Apply Link
https://bit.ly/2EClDkc

**RRB Recruitment 2019**
Vacancies: 1937
Exam Name: Paramedical Staff
Qualification: GNM, 12th Class, Diploma, Any Degree, PG
Last Date: 02-04-2019
Online Apply Link
https://bit.ly/2SMPTOk

**LIC Recruitment 2019**
Vacancies: 590
Exam Name: AAO
Qualification: Any Degree, PG, CA
Last Date: 22-03-2019
Online Apply Link
https://bit.ly/2ThK291

**Indian Navy Recruitment 2019**
Vacancies: 554
Exam Name: Tradesman Mate
Qualification: 10th Class, ITI
Last Date: 15-03-2019
Online Apply Link
https://bit.ly/2EzlFuz

**FCI Recruitment 2019**
Vacancies: 4103
Exam Name: JE, Typist, Asst & Steno
Qualification: Diploma, Degree (Engg)
Last Date: 25-03-2019
Online Apply Link
https://bit.ly/2T6fUwy

**RRB Recruitment 2019**
Vacancies: 35277
Exam Name: NTPC
Qualification: 12th Class, Any Degree
Last Date: 31-03--2019
Online Apply Link
https://bit.ly/2SjOFdc

**APDSC Recruitment 2019**
Vacancies: 602
Exam Name: School Asst (Special Education)
Qualification: Diploma, B.Ed, Spl.B.Ed
Last Date: 12-03-2019
Online Apply Link
https://bit.ly/2ScG0tj

**APPSC Recruitment 2019**
Vacancies: 430
Exam Name: Forest & Asst Beat Officer
Qualification: 10+2
Last Date: 27-03-2019
Online Apply Link
https://bit.ly/2RZ4MNk

**NTA Recruitment 2019**
Exam Name: UGC NET June 2019
Last Date: 30-03-2019
Online Apply Link
https://bit.ly/2DgRK8v

**BSNL Recruitment 2019**
Vacancies: 198
Exam Name: JTO
Qualification: B.E/ B.Tech
Last Date: 12-03-2019
Online Apply Link
https://bit.ly/2GcvfE